


# ఆనాటి అపురూప చిత్రాలు
## ఈనాటి సమగ్ర పరిచయాలు

- ప్రొ.డా.జ్ఞానేశ్వర రావు కె.వి.ఎస్



*సినిమా రంగంలో విజయావారి బేనర్‌కి ఒక ప్రత్యేకతవుంది. వారు పక్కా సినిమా స్క్రిప్ట్ తయారుచేసుకునిగాని చిత్రీకరణ మొదలుపెట్టే ప్రశ్నే లేకుండా ప్రతి  సంవత్సరం సంక్రాంతి కానుకగా సినిమాలు రిలీజు చేసేవారు. భవిష్యత్తులో ఎదురులేని హీరో, హీరొాయిన్లుగా ఎదిగినప్రముఖులు, లబ్ధప్రతిష్ఠులు తొలిరోజుల్లో నెలవారీ జీతాలతో 'ఇగో ప్రాబలమ్స్' తలెత్తకుండా దర్శక, నిర్మాతలకి లోబడి క్రమశిక్షణతో ఒకే త్రాటిపై నడిచి పనిచేసేవారు. సాంకేతికబృందం సరేసరి–అంతా కలిసి ఒకే కుటుంబంలా మసలుకునేవారు. అది సినిమాల స్వర్ణ యుగం. అందువల్ల సినిమాచూస్తున్నంతసేపూ వినోదంతోపాటు ప్రేక్షకులు ఆయా పాత్రలతో తాదాత్మ్యంచెంది సన్నివేశపరంగా ఆయా అనుభూతులను నవరసభరితంగా పంచుకోవడం జరిగేది. పాటలుగాని, నృత్యాలుగాని అశ్లీలం చోటుచేసుకోకుండా సందర్భానుసారంగా, సాంప్రదాయరీతిలో పాలల్లో నీళ్ళలాగా కలిసిపోయి ఆహ్లాదాన్ని కలిగించేవి.*

*హాస్యం పాత్రోచితంగా కథాస్రవంతిలో కలిసిపారేది. వాస్తవికత,నాటకీయత, కాల్పనికత,సృజనాత్మకత సమపాళ్ళలో రంగరించినట్లుగా పడుగుపేకగా సాగేవి. ఒక దృశ్యకావ్యాన్ని ఆవిష్కరించడంలో నటీనటులు పోటీపడి నటించడమేగాక డైరెక్టర్ నుండి లైట్‌బోయ్  వరకు కథాచర్చల్లో పాల్గొని శ్రద్ధాసక్తులు చూపేవారు. 'జనం కోరేది మనం చేయాలి' అనే సంకల్పంతో జనరంజకంగా వినోదాన్ని అందించేవారు. 'షావుకారు' మొదలుకొని 'బృందావనం' వరకు  ఎన్నో సినిమాలు తదుపరి చిత్రాలకు ఒరవడిగా , గీటురాళ్ళగా వెలిశాయి.(బ్లాక్ బస్టర్ క్లాసిక్స్‌తో పాటు కొన్ని ఫ్లాప్స్ కూడా జతగూడటం అనూహ్యం!)*

*అంతేకాక 'విజయా పతాక' సినిమాల్లోఎవరినీ నొప్పించకుండా సమకాలీన సాంఘిక సామాజిక సమస్యల ప్రస్తావన ఉండేది. పాటలు సందేశాత్మకంగా ఉండేవి. సంభాషణలు నిజజీవితానికి దర్పణం పట్టేవిగా మలచబడేవి. ఏ పాత్ర నిర్మాణంలోనూ అనౌచిత్యం కనిపించకపోగా, ఆ పాత్రలేనట్లు ఊహిస్తే లోటుగా,వెలితిగా, అసహజంగా అనిపించేది. ఆ 'జిగిబిగి' అంత పకడ్బందీగా ఉండేది. సంభాషణాచాతుర్యానికీ, చమత్కారాలకీ , సామెతలకీ, జాతీయాలకీ, లోకోక్తులకీ, నానుడులకీ కొదవలేదు. మాటలు,పాటలు సానబట్టిన చురకత్తుల్లా పదునుగా, మణిమాణిక్యాల్లా తళుక్కుమంటూ, కొత్త ఆవకాయఘాటులా చురుక్కుమంటూ, తేటతెనుగు తేనెలూరుతూ, భాషనేర్చేవాళ్ళకు  పాఠ్యగ్రంథాల్లా ఉండేవి. మచ్చుకి ఒక్క పొల్లుమాటకూడా కానరాకుండా ప్రసిద్ధరచయితలు శ్రద్ధ తీసుకునే వాళ్ళు. పాటలు రసగుళికలే! గాత్రశుద్ధిగల గాయనీ గాయకుల  గళాలనుండి జాలువారి అజరామరంగా ఆబాలగోపాలపు నాలుకలపై నర్తించేవి. కళ, ఫొటోగ్రఫీ, సినిమటోగ్రాఫీ బ్లాక్ అండ్ వైట్ రోజుల్లో కూడా అత్యున్నత ప్రమాణాల్లో అబ్బురపాటుగొలిపేవి. సాధారణ ప్రేక్షకుడిని కూడా సహజత్వంతో మొదలుపెట్టి, ఊహాలోకాల్లోకి తీసుకుపోయేవి.అంతర్లీనంగా సమాజానికి మేలుచేసే ఏదో ఒక సందేశం లేకుండా ఏ సినిమా ఉండేదికాదు.*

# గుండమ్మ కథ - 9

డాబాపై రాజా సోఫాలో కూర్చుని సిగరెట్ తాగుతూ విశ్రాంతి తీసుకుంటూ వుంటాడు. క్రింద లక్ష్మి అంజికి తమలపాకు చిలకలు చుట్టి అందిస్తూ ఉంటుంది. మేడపైకి సరోజని పంపడానికి పేరంటాళ్ళను పురమాయిస్తుంది గుండమ్మ.

పేరంటాలు : సరోజ పిల్లవాడిని ఇల్లరికం ఉండటానికి ఒప్పించింది. గడుసుపిల్లే.

గుండమ్మ: అప్పుడే చెప్పారు గొప్ప జాతకమనీ—చేసుకున్నవాళ్ళకి చేసుకున్నంత! – అద్దాలలో ప్రతిబింబాలు చూసుకుంటూ సరోజ శోభనం గదిలోకి ప్రవేశిస్తుంది. సరోజ అలంకరించిన పూల పందిరిమంచం వద్దనుండి డాబాపైకి వస్తుంది. డాబాపై కొత్త దంపతులు. క్రింద పాత దంపతులు. లక్ష్మి అందించిన చిలకలు తింటూ అంజి పరవశిస్తూ వుంటాడు( లలిత శృంగారం)

--పాట--

ఎంత హాయి ఈరేయి ఎంతమధురమీహాయి... ఆఅ...ఎంత హాయి

చందమామ చల్లగా మత్తుమందు చల్లగా...ఆఅ...

చందమామ చల్లగా పన్నీటిజల్లు చల్లగా..ఎంతహాయి

ఒకరిచూపులొకరిపైన విరితూపులు విసరగా...

ఒకరిచూపులొకరిపైన విరితావులు వీచగా...

విరితావుల పరవడిలో విరహమతిశయించగా... ఆఆఅ...

విరితావుల ఘుమఘుమలో మేను పరవశించగా...ఎంతహాయి...

కానరాని కోయిలలు మనల మేలుకొలుపగా....

కానరాని కోయిలలు మనకు జోలపాడగా......

మధురభావలాహిరిలో మనము తూలిపోవగా..

మధురభావలహరిలో మనము తేలిపోవగా.. ఎంతహాయి...

----------------------------

--- రాజా: ఆరోజు నేనన్నానుకదా. ఎప్పుడో నిన్ను నువ్వే మరిచిపోతావనీ...

సరో: నేను ఆ మాట ఎన్నడూ మరిచిపోలేను.

రాజా: నాకుమాత్రం మనమొదటి పరిచయమే గుర్తు. నిజం సరోజా. నిన్ను చూడనిదే ఒక్క క్షణం ఉండలేను... సరోజా నా కోటు జేబులో సిగరెట్లు ఉంటాయి తీసుకురా. (నవ్వుతాడు)—సరోజ కోటు జేబులో చెయ్యిపెడితే పూర్వం అతనికిచ్చిన నోట్లకట్ట పైకి వస్తుంది. ఆమె నిర్ఘాంతపోయి సొమ్మసిల్లుతుంది.

రాజా ఆమెని పక్కపైకి చేర్చి: పడుకో. తెల్లారితే అదే తగ్గుతుంది.

★★★

పద్మ గుండమ్మ కాళ్ళు వత్తుతూ వుంటుంది.

గుండమ్మ: పొద్దుపోయింది. వెళ్ళి పడుకో అమ్మా.

పద్మ: పర్వాలేదత్తా.

గుండ: ఎంత ఓపికమ్మా నీకు? ఎవర్తె పుణ్యం చేసుకుందోగాని నీలాంటి కోడలుదొరికితే అంతకన్న భాగ్యం ఇంకేముంది చెప్పు? ( Plain heart)

పద్మ: నీకుమాత్రం ఏంలే అత్తా. మంచిదానివి. మంచి కోడలే వస్తుంది. –గుండమ్మ అవలిస్తుంది.

★★★

పైగదిలో రాజా పిల్లిలావెళ్ళి సరోజ వంటిపై నగలు వలిచిపోతాడు.

★★★

హొటల్లో—చక్కటి పంచ,లాల్చీ, మెడలో కండువాతో అంజి: మొహమాటపడకండి. తినండి. చక్కగా తినండి. పెళ్ళివిందు. ఎవరికి కావలిసింది వాళ్ళు ఆర్డరివ్వండి. – గంటన్నవద్దకు రాగా—

గంట: ఇంతకీ డబ్బులున్నయ్యా?

అంజి: డబ్బేంది.డబ్బు! కుక్కనికొడ్తే రాల్తుంది. తినుతిను.–పళ్ళెంలో తినుబండారాలు తెచ్చి గంటయ్య ప్లేట్లో గుమ్మరిస్తాడు. గంటన్న మొహమాటపడకుండా మెక్కుతాడు. – ప్రొప్రయిటర్ వద్ద. సర్వరు: పెసరట్టు పార్సెల్ 17 రూపాయలు.

అంజి ప్రొప్రయిటర్ తో : ఇదుగో తీస్కో.—డబ్బు ఇస్తాడు.

ప్రొప్రయిటర్: ఏం గంటయ్యా. కుర్రాడు మంచి జోరుమీదున్నాడు.

గంట: ఎవరనుకున్నావ్? ఆంజనేయప్రసాద్. గుండమ్మగారి పెద్దల్లుడు. ఆయన తలుచుకుంటే నీ హొటల్నే కొనేస్తాడు. (అవసరానికి ప్లేటుమార్చే రకం)

అంజి: ఇదుగో గంటన్నా. పార్సెలు తీస్కో. (Roles reversed)

గంట; ఏంటీ. పార్సెల్ నేను తీసుకు రావాలా?

అంజి: పార్సెలే. ఎవరనుకున్నావ్? ఆంజనేయప్రసాద్. నోరుమెదిపావంటే మెడమీద వేస్తా. తీస్కోమంటుంటే. రా ఇంక. – కుక్కినపేనులా వెంటవస్తాడు గంటన్న.

★★★

పద్మ: వస్తానత్తా. సరోజతో చెప్పండి. నేవెళ్ళానని.

గుండమ్మ: అలాగేనమ్మా. అప్పుడప్పుడు వస్తూ వుండు. (ఆనందంగా సోఫాలో కూర్చుంటుంది. ) –అంజి, పార్సెలుతో గంటన్న ప్రవేశం.

అంజి: ఏం గుండత్తా. ఇంటికొచ్చిన పిల్లని చూస్తూపోనిస్తున్నావే? మన పిల్లోడికిచ్చి చేసెస్తేసరి.

గంటన్న: పిల్లకనిపిస్తే పెళ్ళిమాట తప్పితే ఇంకేమీపట్టదా? అసలు మనకి చదువుకున్న పిల్లలే పనికిరారు.

అంజి: ఏం? ఆ పిల్ల చదువుకుంటే నీ సొమ్మేంపోయింది?

గంట: చదువుకున్న పిల్లలు చెప్పినమాట వినరు.

అంజి: అబ్బో. ఏంది నీకొచ్చింది ఇంత తెలివి?

గంట: దీనికి తెలివెందుకోయ్? మా ఇంటి పక్కన గోవిందయ్య కోడలుంది. బియ్యే పాసయింది. చెప్పినమాట వినదు.

అంజి: మావూళ్ళో చలపతిగారి కోడలుంది. ఓనమాలు రావు. మొగుణ్ణీ, అత్తనీ, మామనీ చీపురు తిరగేసి దుమ్ము దులిపింది. దీనికేమంటావ్?

గంట: పో. అంతా మొండివాదనా నువ్వూనూ.

అంజి: గుండత్తా. ఈ శకునిగాడిమాట విన్నావంటే నీ బొచ్చెలో రాయే. ఆc. నాకు తెలీకడుగుతానూ. చిట్టెమ్మనీ బుల్లోణ్ణీ ఇంట్లో అట్టేపెట్టుకున్నావుకదా. పరాయి కోడలొస్తే ఒప్పుకుంటుందా అని. చెల్లమ్మయితే ఎంత? తమ్ముడికి పినతల్లికూతురు. పెళ్ళయితే వాళ్ళూవాళ్ళూ కలిసిపోతారు.

గుండ: నిజమే అంజయ్యా. పద్మ చదువుకున్నదైనా మంచిపిల్ల. చేసుకుందాం. వెళ్ళిమాట్లాడిరా అన్నయ్యా.

అంజి: దానికీ గంటన్నే దొరికాడూ?

గంట: ఏంట్రోయ్. నన్ను బొత్తిగా తీసిపారేస్తున్నావ్.

అంజి: అబ్బే. నిన్ను నమ్మకూడదులే. నేనుకూడా వెళ్తాను. ఏం గుండత్తా?

గుండ: అంతే. అంజయ్య కూడా నీతోనే వస్తాడు.

అంజి: ఆc. ఈనాటికి గుండత్తకి నామీద గురికుదిరింది.

గంట; ఏంటయ్యా. మాట్లాడితే చెయ్యెత్తుతున్నావ్?

అంజి: అబ్బే. ఏంలేదులే.

★★★

సరోజ పొద్దున్నేలేచి ఒళ్ళు విరుచుకుంటూ అద్దంలో చూసుకుంటుంది. నగలు గల్లంతు అని గుర్తిస్తుంది . విషాదంగా.

★★★

పద్మ ఇంట్లో——ఆమెతల్లి, రాజా పినతల్లి– రాజాతో: కాఫీ తాగు నాయనా.––అంజి ప్రవేశం.:తమ్ముడూ.నేను వెళ్ళాలి.

వాళ్ళ పినతల్లి: కాసేపాగి వెళ్ళు నాయనా.

అంజి: మళ్ళొస్తాను పిన్నీ.సాయంత్రం నేనే వస్తాను. —అని తమ్ముడిచెవిలో రహస్యం ఊదుతాడు. —సైగలతో–తాగినట్లు నటించు. రెండు వాయించు.–అని.

★★★

సాయంత్రం——గంటన్న రాజా పిన్ని భర్తతో: అదేం వీల్లేదండీ. కట్నం 50 వేలు రొఖ్ఖం ఇవ్వాల్సిందే. —అంజి ప్రవేశం. :కట్నం విషయంలో పేచీ పెడుతున్నాడే. ఏం బాబాయ్?

గంట: బాబాయ్ ఏంటోయ్ . చిన్న పెద్ద లేకుండాను.

అంజీ: వారికేం పట్టింపులేకపోతే మధ్య నీకెందుకు? అదికాదు బాబాయ్.

బాబాయి: యాభైవేలు రొక్కం కావాలంటున్నాడు.

అంజి: యాభై వేలూ? కట్నం ఏమీ అక్కర్లేదులే.

గంట: ఏవిఁటీ? కట్నం వద్దా?

అంజి: పిల్ల ఒక్కత్తే సంతానం ఐనప్పుడు ఆస్తంతా మనదే కదా. ఆమాత్రం నీకు తెలవదూ?

గంట: ఆస్తంతా ఇప్పుడే రాసిమ్మను,(మడతపేచీ)

అంజి: ఆcహాc. రాసిచ్చి అమ్మ,అయ్య నెత్తిన గుడ్డేసుకు పోవాలంటావ్. ఏహె, అసలు బుద్ధితక్కువదనం నీదికాదులే. నిన్ను పంపించినోళ్ళది. ఇదుగో బాబాయ్. సంబంధం ఖాయం, ముహూర్తం పెట్టించండి.

గంట: ఏమైనాగానీ మా చెల్లాయ్ ఈ సంబంధానికి చస్తే ఒప్పుకోదు.

అంజి:పద——గంటన్నని లాక్కుపోతాడు.

★★★

గుండమ్మ ఇంట్లో——గుండ: అంజీ.ఇట్లారా. నువ్వేం అనకు ఊరుకో.

అంజి——పాంటు,బుష్ షర్టులో : ఊరుకుంటే ఎలా అత్తా? ఇలా ఇల్లూవాకిలీ పట్టకుండా తిరుగుతూవుంటే ఊరుకుంటామా? నువ్వు లోపలికెళ్ళు గుండత్తా. నేచూసుకుంటాగా? – మెట్లదగ్గర పచార్లు చేస్తూ ఉంటాడు. –తూలుకుంటూ రాజా ప్రవేశం.

అంజి: ఏయ్ తమ్ముడూ. ఇంతరాత్రి వరకూ ఎక్కడికెళ్ళావ్?

రాజా: నేనెక్కడికెళ్ళాను? ఇక్కడేవున్నాను.

అంజి: ఏవిఁటీ పాడు వాసన? తాగొచ్చావా?

రాజా: నేను తాగలేదు. దేముడితోడు.

అంజి: నువ్విలా తిరుగుతూవుంటే చిట్టెమ్మ ఏమైపోతుందనుకున్నావ్?

రాజా: ఏమైపోతుందా?

అంజి: నువ్వు పైకెళ్ళడానికి వీల్లేదు.

రాజా: సరే.ఇక్కడే వుంటాను. –అని స్తంభానికి జేరగిలబడి జారి పోతాడు. అంజి లేవనెత్తబోతూ: గుండత్తా.ఏయ్. గుండత్తా.––అంజి రాజాతో: నేనెవర్ని?

రాజా: నువ్వెవరివా? నువ్వు నా బ్రదర్‌వి. మరిచిపోలేదు మై డియర్ ఫ్రండ్ –అంజి రాజాని మోసుకుపోయి సోఫాలో కుదేస్తాడు.

గుండ: అయ్యో అయ్యో అయ్యో.అంజీ ఎవిఁట్రా ఇదీ?

అంజి: నువ్వూరుకో గుండత్తా. తమ్ముడు చెడిపోతున్నాడు. వీపు కొంచెం సాపు చెయ్యాలి.

రాజా:ఏం.కొడతావా.కొట్టు.

గుమడ: ఇంట్లో చాకిరీచేసేవాడికి పెత్తనం ఇస్తే మితిమీరుతున్నావే? –అంజి ఆశ్చర్యపోతాడు.

రాజా: చూశావా బ్రదర్? నీకు పిల్లనిచ్చింది చాకిరీ చెయ్యడానికి. అంతే..

గుండ: sofa back–rest పై కూర్చున్న రాజాతో: పడిపోతావు నాయనా.సరిగా కూర్చో.

రాజా: గుండాయమ్మ కూతురి మొగుణ్ణినేను. నన్నేమైనా అన్నావో–

అంజీ; ఆ పప్పులు మనదగ్గర ఉడకవ్. నేనంత ఎదవనికాను. గుండత్తా. నేనప్పుడే చెప్పాను. నీకు ఈ అల్లుడెంతో నేనూ అంతే అని.

గుండ: చాల్లే ఊరుకో. అతనికీ నీకూ సాపత్యమేమిటి?

అంజి: నేను నీ పెద్దకూతురు మొగుణ్ణి. –ముక్కుమూసుకుని——ఏం తమ్ముడూ. నువ్వు తాగుడు మాన్తావా మానవా?

రాజాఅ: ఔన్లే. పెద్దవాడివి నిన్నుతీసుకెళ్ళకుండా తాగడం.తప్పు. కావాలంటే నువ్వుకూడా రా. ఇద్దరం కలిసే వెళ్ళొద్దాం. –అంజి హుంకారంచేసి రాజాని నెట్టుతాడు. రాజా సోఫాలో కూలబడతాడు. అంజి రాజాని గుంజుతాడు.

గుండమ్మ: పిల్లాణ్ణి చంపేస్తావా?

అజి: నువ్వూరుకో గుండత్తా.కొద్దిగావుంటే తమ్ముడు చెడిపోతాడు. –సరోజవచ్చి రాజా పడిపోకుండా పట్టుకుంటుంది.

గుండ: చాల్లేవూరుకో. అసలు నువ్వు మా ఇంట్లో ఉండటానికి వీల్లేదు. పో బయటికి.

అంజి నిర్ఘాంతపోయి : నువ్వు రమ్మంటే వచ్చానా. పొమ్మంటే ఇప్పుడే పోతాను.

రాజా అంజిని ఆపి: నువ్వెక్కడికీ వెళ్ళొద్దు. నువ్వెళ్ళిపోతే రేపు నన్నుకూడా వెళ్ళిపొమ్మంటారు.

సరో: మిమ్మల్నెవరూ వెళ్ళమనరు.పదండి.

అంజి: బుల్లెమ్మా.ఓ బుల్లెమ్మా. –రాజా తూలుతూ సరోజ సహాయంతో మేడమెట్లెక్కుతాడు. –లక్ష్మి వస్తుంది.

అంజి: గుండత్త పొమ్మంటోంది .పోదాం పద(ఆమెకిదిపెద్ద టెస్ట్)

,గుండ: అది పోవడానికి వీల్లేదు.

అంజి: అంతేనా బుల్లెమ్మా?

గుండ: అదిరాదు.నువ్వుపో.—అంజి పోబోతాడు.

లక్ష్మి: ఏమండీ.

గుండ: నువ్వెక్కడికే. నువ్వు పోవడానికి వీల్లేదు.

లక్ష్మి: అదేవిఁటిపిన్నీ. వారితోపాటే నేనూ.

గుండ: ఎక్కడికెళ్తావే?

అంజి: అలా గడ్డిపెట్టు. బుల్లెమ్మకున్న బుద్ధికూడాలేదు. ఎందుకూ ఏళ్ళొచ్చినై. రా బుల్లెమ్మా.

గుండ: పోవేపో. మళ్ళీ నా గడపలోకొస్తే...

అంజి: మేమే నీగడపలోకొస్తామో, నువ్వే మాగడపలో కొస్తావో చూస్తాను. రా బుల్లెమ్మా. –అని దగ్గరికి తీసుకుంటాడు. ఇద్దరూ నిష్క్రమిస్తారు. గుండమ్మ దిగ్భ్రమచెందుతుంది.

(సశేషం)

★★★

COMMENTS